Machilipatnam
vani sweets
వాణి స్వీట్స్
మచిలీపట్నం
నాణ్యత... నమ్మకంలో... నెంబర్ 1
నోరూరించే స్వీట్స్... వినాయక చవితి... దసరా... దీపావళి... సంక్రాంతి...
క్రిస్మస్... ఇలా అన్ని పండుగలకు స్పెషల్ స్వీట్స్... ఫ్రెష్‌గా లభించును
బందరు లడ్డు... హల్వా...
ఎన్నెన్నో రకాల స్వీట్స్‌కు ఫేమస్
ఫోర్ట్‌రోడ్ | బలరామునిపేట, మచిలీపట్నం.

# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 193

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

ఆదివారం 10 డిసెంబరు 2023

స్వాగతం.. సుస్వాగతం...



నేడు నెల్లూరులో ఎస్.వి.జీ.ఎస్ కాలేజ్ గ్రౌండ్స్ లో
జరిగే ఆర్యవైశ్య కార్తీక మాస
వన భోజనాల మహోత్సవం మరియు
సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు
కార్యక్రమం కు విచ్చేస్తున్న ముఖ్య అతిథి
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు
శ్రీ ముక్కాల ద్వారకనాథ్ గారికి
నెల్లూరు ఆర్యవైశ్య సోదరులు, సోదరీమణులకు
స్వాగతం... సుస్వాగతం...



గౌ॥ శ్రీ ముక్కాల ద్వారక నాథ్ గారు
అధ్యక్షులు : ఏపీ ఆర్యవైశ్య మహాసభ
ఛైర్మన్ : నెల్లూరు అర్బన్ డెవెలప్‌మెంట్ అథారిటీ (నుడా)



మీ...
పేర్ల సీతారామారావు
అధ్యక్షులు :
పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
అర్బన్ ఆర్యవైశ్య సంఘం.

NALLAMALLI BALU
NVR
GOLD • DIAMOND • PLATINUM
1ST ANNIVERSARY SALE



ప్రతి గ్రాము బంగారంపై
RS.250/-
గొప్ప తగ్గింపు
ఈ ఆఫర్ కేవలం
డిసెంబర్ 1 నుండి 8 వరకు మాత్రమే
*T&C Apply
www.nvrjewellers.in
916 6126 916 | 916 6186 916
2వ ఫ్లోర్, జై హింద్ కాంప్లెక్స్, (FM ప్లాజా),
గవర్నర్ పేట, విజయవాడ-2
PLATINUM
VVS - EF
110 YEARS
365 Days

జై వాసవి ! ఆహ్వానము జై..జై వాసవీ !!
ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ
కృష్ణాజిల్లా వారి ఆధ్వర్యంలో
కార్తీక వనసమారాధన
కృష్ణాజిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారం మరియు సన్మాన కార్యక్రమం
ది.10-12-2023 ఆదివారం ఉ॥ 10 గం॥ లకు జరుగును
వేదిక : తాళ్ళూరి ఫంక్షన్ హాల్, ముదినేపల్లి రోడ్, గుడివాడ
వనసమారాధన, మ॥ 12 గం॥లకు
ముఖ్య అతిథులు - సన్మాన గ్రహీతలు
శ్రీ కోనా శ్రీనివాసరావు గారు
అధ్యక్షులు, ఆం.ప్ర. WAM
శ్రీ మారం వెంకటేశ్వరరావు గారు
ఉపాధ్యక్షులు, ఆం.ప్ర. WAM

విశిష్ఠ అతిథులు
శ్రీ శ్రీ శ్రీ శివస్వామి వారు, శైవ క్షేత్రం పీఠాధిపతులు, తాళ్ళాయపాలెం, అమరావతి
శ్రీ అంబిక కృష్ణ గారు, గ్లోబల్ ఎడ్వైజర్, ఏలూరు మాజీ శాసనసభ్యులు
శ్రీ చిన్నం రాంకోటయ్య గారు, నూజివీడు మాజీ శాసనసభ్యులు
శ్రీ దేవకి వెంకటేశ్వర్లు గారు, ఆం.ప్ర. చీఫ్ ఎడ్వైజర్ WAM
శ్రీ ఇల్లూరు లక్ష్మయ్య గారు, నేషనల్ కో-ఆర్డనేటర్ WAM
శ్రీ అంబిక రాజా గారు, రాష్ట్ర ఉపాధ్యక్షులు WAM (ఏలూరు)



మీ ఆగమనాభిలాషులు...
యక్కలి మణిదీప్
అధ్యక్షులు : కృష్ణాజిల్లా ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ
మరియు కార్యవర్గ సభ్యులు

స్వాగతం.. సుస్వాగతం...



కృష్ణా జిల్లా, మచిలీపట్నంలో
గాంధీ విద్యాలయంలో ఏర్పాటు చేసిన
ఆర్యవైశ్య మహా కార్తీక వన సమారాధన మరియు
సత్యనారాయణ స్వామి వ్రతములు కార్యక్రమానికి
విచ్చేస్తున్న ముఖ్య అతిథులకు, ఆర్యవైశ్య కుటుంబాలకు
స్వాగతం... సుస్వాగతం...
ఆర్యవైశ్య ఐక్య వేదిక
మచిలీపట్నం

# నీట మునిగిన పంట పొలాలు పరిశీలించిన పేర్ని కిట్టు





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం మండలాల్లో మేకవానిపాలెం, తపసిపూడి, గోపువానిపా లెం, కానూరు, మోడి,తాళ్లపాలెంలో తుఫాన్ కు నీటమునిగిన పంట పొలాలను పరిశీలించి మన కుటుంబంలో ఒకరైన మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందరినీ ఆదుకుంటారని రైతులకు ధైర్యం చెప్పిన యువ నాయకులు పేర్ని కృష్ణమూర్తి (కిట్టు).వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇంచార్జ్ లు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ఎల్పీ నేతగా కేసీఆర్ ఏకగ్రీవ ఎన్నిక



**హైదరాబాద్,కలంకౌంటర్ :** బీఆర్ఎస్ ఎల్పీ నేతగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికయ్యారు. శనివారం బీఆర్ఎస్ పీపీ నేత కేశవరావు అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ ఎల్పీ సమావేశంలో కేసీఆర్‌ను బీఆర్ఎస్ఎల్పీ నేతగా ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీఆర్ఎస్ ఎల్పీ నేతగా కేసీఆర్ పేరును స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రతిపాదించగా మాజీ మంత్రులు కడియం శ్రీహరి , తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆమోదించారు. శాసనసభాపక్షం మిగతా కమిటీని ఎంపిక చేసే బాధ్యతను కేసీఆర్‌కు అప్పగిస్తూ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించింది. కాగా ఈ సమావేశానికి మాజీ మంత్రి కేటీఆర్ , పద్మారావు హాజరుకాలేదు. తుంటి ఎముక విరిగి యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కేసీఆర్ వెంట కేటీఆర్ ఉండగా పద్మారావు దైవ దర్శనం నిమిత్తం వేరే రాష్ట్రానికి వెళ్లడంతో సమావేశానికి గైర్హాజరయ్యారు. బీఆర్ఎస్ ఎల్పీ సమావేశం ముగిసిన అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి బయలుదేరారు.

## శ్రీ బాలగణపతి స్వామివారి దేవస్థానంలో వైభవోపేతంగా శివపార్వతుల కళ్యాణ వేడుకలు



**గుడివాడ,కలంకౌంటర్ :** గుడివాడ పట్టణం శ్రీరాంపురంలోని శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర శ్రీ బాల గణపతి స్వామి వారి దేవస్థానంలో పవిత్ర కార్తీక మాసోత్సవాలను పురస్కరించుకొని శివపార్వతుల శాంతి కళ్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. స్వామివారి కల్యాణ పీఠలపై 108 మంది దంపతుల జంటల కూర్చొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శైవాగమ శాస్త్ర ప్రకారం వేద పండితులు స్వర్ణ శివరామ కృష్ణ పర్యవేక్షణలో స్వామివారి కల్యాణ వేడుకలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. లోక కళ్యాణార్థం, మానవాళి హితం కోరుతూ పవిత్ర కార్తీక మాసంలో స్వామివారి శాంతి కళ్యాణ వేడుకలు నిర్వహిస్తున్నామని దేవస్థాన కమిటీ కన్వీనర్ పోన్నా దుర్గా మల్లేశ్వరరావు, కార్యదర్శి తిప్పా కోటేశ్వరరావు అన్నారు. శివ కళ్యాణ వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమానికి 20వేల రూపాయలు అందజేసిన యరపతినేని..



**పిడుగురాళ్ల,కలంకౌంటర్ :** పిడుగురాళ్ల పట్నంలోని 5వ వార్డు సుందరయ్య కాలనీలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి తిరుణాల సందర్భంగా పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ సుందరయ్య కాలనీకి వెళ్లి ఆ ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆశీస్సులు తీసుకొని అక్కడ ఉన్న ప్రసన్నాంజనేయ స్వామి కమిటీ వారికి అన్నదానానికి మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఇచ్చిన 20వేల రూపాయలు అందజేసారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ కమిటీ ధన్యవాదాలు తెలిపారు.

## నెల్లూరు జిల్లా అర్బన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గా కొండా ప్రవీణ్ శంకర్



**నెల్లూరు,కలంకౌంటర్ :** ఆంధ్ర ప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ, గౌరవ చైర్మన్ టీజీ వెంకటేష్, నెల్లూరు జిల్లా అర్బన్ ఆర్యవైశ్య సంఘం అధిష్టానం ఆదేశానుసారం నెల్లూరు జిల్లా అర్బన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా కొండా ప్రవీణ్ శంకర్ ను నియమించారు. ప్రధాన కార్యదర్శిగా కోటా సత్యనారాయణ, కోశాధికారిగా సోమిశెట్టి రమేష్ బాబు నియమించి నియామక పత్రాలు అందించారు.. తదుపరి కమిటీ సభ్యులు మేము సమిష్టి కృషితో ఆర్యవైశ్య సంఘాన్ని అభివృద్ధి పదములో నడిపిస్తామని తెలిపారు. పట్టణం లో అనేక ఆర్యవైశ్యుల సత్రాలు ఎండోమెంట్ పరిధిలో ఉన్నాయి ఈ సత్రాలు అన్నిటిని కూడా మా ఈ రెండు సంవత్సరాల కాలంలో వాటిని ఎండోమెంట్ నుండి బయటకు తీసుకువచ్చి మీ అందరి సహకారంతో వాటిని అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.

## ఆంధ్రప్రదేశ్ నెట్ బాల్ అసోసియేషన్ కు అడ్ హాక్ కమిటీ నియామకం

**స్పోర్ట్స్ ప్రతినిధి,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ నెట్ బాల్ అసోసియేషన్ కు అడ్ హాక్ కమిటీని నెట్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. సంవత్సర కాలంగా ఎన్నికలు నిర్వహించకుండా తస్కరం చేస్తునందుకు కమిటీని నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ నెట్ బాల్ అసోసియేషన్ రికార్డ్స్ అడ్ హాక్ కమిటీకి ఇవ్వాలని సూచించారు. రాష్ట్ర అసోసియేషన్ కు ఎన్నికలు జరిగే వరకు కమిటీ ఆధ్వర్యంలో కార్యకలాపాలు జరుగుతాయని పేర్కొన్నారు. కమిటీ సభ్యులుగా ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు సి.గిరీష్ చైర్మన్ గా, సంయుక్త కార్యదర్శి బి.విక్రమ్ ఆదిత్య రెడ్డి కన్వీనర్ గా, డా. ఎమ్.రామ్ మోహన్ గౌడ్ మెంబర్ గా నియమితులయ్యారు.

## నేడు రాష్ట్ర సీనియర్ నెట్ బాల్ పురుషుల జట్టు ఎంపిక

**స్పోర్ట్స్ ప్రతినిధి,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ నెట్ బాల్ అసోసియేషన్ అడ్ హాక్ కమిటీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ నెట్ బాల్ సీనియర్ పురుషుల జట్టు ఎంపికలు ఈ నెల 10వ తేదీ నిర్వహిస్తున్నట్లు కమిటీ కన్వీనర్ బి. విక్రమ్ ఆదిత్య రెడ్డి తెలిపారు. ఎంపికైన జట్టు హర్యానాలో ఈ నెల 14 నుండి 17 వరకు జరుగనున్న 41వ సీనియర్ జాతీయస్థాయి నెట్ బాల్ ఛాంపియన్షిప్ లో పాల్గొంటుందన్నారు. ఆసక్తి కల క్రీడాకారులు 10వ తేదీ ఉదయం 10గంటలకు గుంటూరులోని బి.ఆర్.స్టేడియం, నెల్లూరు జిల్లా ఆత్మకూరు ప్రభుత్వ పాఠశాలలో రిపోర్ట్ చేయాలన్నారు. క్రీడాకారుల సౌకర్యార్థం రెండు చోట్ల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు

## వినూత్న రీతిలో ర్యాలీ నిర్వహించిన జనసేన, టీడీపీ





**గుంటూరు,కలంకౌంటర్ :** వైసీపీ అధికారంలోకి వచ్చిన క్షణం నుంచి రాష్ట్ర ప్రజలు నరకయాతన పడుతున్నారని , మళ్ళీ జగనే అన్న ఊహే ప్రజల్ని భయపెడుతోందని నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ , టీడీపీ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ నసీర్ అహ్మద్ అన్నారు. మరోసారి జగన్ వస్తే ప్రజలకి చిప్పే గతి అంటూ ఖాళీ బొచ్చెలతో కన్యకాపారమేశ్వరి ఆలయం నుంచి హిమని సెంటర్లోని మహాత్మాగాంధీ విగ్రహం వరకు జనసేన , టీడీపీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. జగన్ వస్తే - చిప్పే గతి హలో ఏపీ - బై బై వైసీపీ.... వద్దు వద్దు - ఇంకెప్పటికీ నువ్వొద్దు అంటూ పెద్దఎత్తున పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నేరేళ్ళ సురేష్ , నసీర్ అహ్మద్ లు మాట్లాడుతూ పొరపాటున జగన్ మళ్ళీ వస్తే ఊహించని దారుణాలు జరుగుతాయన్నారు. ఉద్యోగులకు జీతాల్లేవు. యువతకు ఉపాధి లేదు.సామాన్యుడు బ్రతికే పరిస్థితులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ నేతల దాష్టీకాలతో విదేశీ పెట్టుబడులు రావటం లేదని , స్వదేశీ వ్యాపారస్థులు ముందుకు రావడం లేదన్నారు. రాష్ట్రాన్ని అక్రమ మద్యానికి , మాదకద్రవ్యాల సరఫరాకు నిలయంగా మార్చేసారని మండిపడ్డారు. వైసీపీ నేతలు అసమర్ధతను ప్రశ్నిస్తే భౌతిక దాడులకు సైతం పాల్పడుతున్నారన్నారు. దేశ చరిత్రలోనే జగన్ రెడ్డి లాంటి అసమర్ధ ముఖ్యమంత్రి మరొకరు లేరని దుయ్యబట్టారు. . జగన్ రెడ్డి ఈ రాష్ట్రానికి ఇక అవసరం లేదన్నారు. తొలుత కన్యకాపారమేశ్వరి ఆలయం వద్దనున్న పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఈ ర్యాలీని ప్రారంభించారు.

## రైళ్లను పునరుద్దరించాలని కేంద్ర ఆర్థికమంత్రికి విజ్ఞప్తి చేసిన రాష్ట్ర హెూంమంత్రి



**విజయవాడ,కలంకౌంటర్ :** కరోనా సమయంలో లాక్ డౌన్ దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల్లో భాగంగా కొవ్వూరు రైల్వేస్టేషన్‌లో రద్దు చేసిన రైళ్లను పునరుద్దరిం చాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను రాష్ట్ర హెూం మరి యు విపత్తుల నిర్వహణ శాఖ మం త్రి డాక్టర్ తానేటి వనిత కోరారు. శనివారం ఆంధ్రప్రదేశ్ పర్యటనలో ఉన్న నిర్మలా సీతారామన్ ను విజయవాడలో కలిసి ఈ మేరకు ఆయా రైళ్ల వివరాలను ప్రత్యేక లేఖ ద్వారా ఆమె దృష్టికి తీసుకెళ్లారు. కొవ్వూరు రైల్వేస్టేషన్ లో రెగ్యులర్‌గా నిలుపుదల చేయవలసిన రైళ్లను నిలుపుదల చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. హైదరాబాద్, మద్రాసు, బెంగుళూరు, తిరుపతి వెళ్లే ప్రయాణికులు రైళ్లు నిలుపుదల చేయకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని, వ్యయ ప్రయాసలకు గురై రాజమహేంద్రవరం వెళ్లి రైళ్లు ఎక్కవలసి వస్తుందన్నారు. ప్రజలశేయస్సు దృష్ట్యా కొవ్వూరు స్టేషన్‌లో కొవిడ్ కారణంగా రద్దుచేసిన రైళ్లను పునరుద్ధరించాలని కోరారు. సదరు విజ్ఞప్తిని కేంద్ర రైల్వే శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి కొవ్వూరు నియోజకవర్గ ప్రజల ఇబ్బందులను తొలగించాలని నిర్మలా సీతారామన్ ను హెూంమంత్రి తానేటి వనిత కోరారు. కొవ్వూరు రైల్వేస్టేషన్ కొవ్వూరు, పోలవరం, గోపాలపురం మొత్తం మూడు నియోజకవర్గాల్లోని ప్రజలకు అందుబాటులో ఉంటుందని వివరించారు. కరోనా లాక్ డౌన్ అనంతరం 4 రైళ్లను మాత్రమే పునరుద్దరించారని.. మరో 9 రైళ్లను పునరుద్దరించాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. కొవ్వూరులో పునరుద్దరించాల్సిన రైళ్ల జాబితాను అందజేశారు. పునరుద్దరించాల్సిన రైళ్లలో విజయవాడ వైపు, విశాఖపట్నం వైపు తిరిగే రైళ్లున్నాయి. తిరుమల ఎక్స్ ప్రెస్ (17488, 17487), సర్కార్ ఎక్స్ ప్రెస్ (17644, 17643), బొకారో ఎక్స్ ప్రెస్ (13351, 13352), కాకినాడ-తిరుపతి ఎక్స్ ప్రెస్ (17250, 17249), సింహాద్రి ఎక్స్ ప్రెస్ (17240, 17239), తిరుపతి-పూరి ఎక్స్ ప్రెస్ (17479, 17480), మచిలీపట్నం-విశాఖపట్నం ఎక్స్ ప్రెస్ (17220, 17219), రాయగడ-గుంటూరు ఎక్స్ ప్రెస్ (17244, 17243), బిలాస్ పూర్ ఎక్స్ ప్రెస్ (17482, 17481) రైళ్లకు కొవ్వూరు రైల్వేస్టేషన్ లో ఆగేవిధంగా పునరుద్దరించాలని హెూంమంత్రి అందజేసిన లేఖలో పేర్కొన్నారు. హెూంమంత్రి విజ్ఞప్తి పై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారు. కొవ్వూరు రైల్వే స్టేషన్లో రైళ్లు నిలుపుదల పునరుద్ధరణకు తన వంతు కృషి చేస్తానని కేంద్రమంత్రి హామీ ఇచ్చారు.

## వెలంపల్లి ని కలిసిన మహాసభ అధ్యక్షుడు చిన్ని రామ సత్యనారాయణ




**విజయవాడ,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చిన్ని రామ సత్యనారాయణ శనివారం మాజీ మంత్రి, ఎం ఎల్ ఏ వెలంపల్లి శ్రీనివాసరావు ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ ఆర్యవైశ్యులు సంక్షేమం కోసం సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో మహాసభ నాయకుడు గోంట్ల రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అంబికా సోదరులకు ఆహ్వానం




**ఏలూరు,కలంకౌంటర్ :** ప్రపంచ ఆర్య వైశ్య మహా సభ కృష్ణా జిల్లా,ఏలూరు జిల్లా కమిటీలు ప్రమాణస్వీకార మహెూత్సవానికి ఆహ్వాన పత్రిక అంబికా కృష్ణ ,అంబికా రాజాకు అందజేసిన ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కోనా శ్రీనివాసరావు,వాసు గూడవల్లి, నంగులోరి. సత్యనారాయణ, తవ్వ.అరుణ కుమారి,రఘు తదితరులు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని సేవలో ఆర్టీఐ కమిషనర్ ఉల్చల హరిప్రసాద్ రెడ్డి



**మోపిదేవి,కలంకౌంటర్ :** మోపిదేవిలో భక్తుల చేత విశేష పూజలు అందుకుంటున్న శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని సమాచార హక్కు చట్టం కమిషనర్ ఉల్చల హరి ప్రసాద్ రెడ్డి దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా ఆలయానికి వచ్చిన హరి ప్రసాద్ కుటుంబ సభ్యులకు ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోసి హరిప్రసాద్ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం హరిప్రసాద్ రెడ్డి కుటుంబ సమేతంగా శ్రీ స్వామి వారిని దర్శించుకొనగా ఆలయ పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హరి ప్రసాద్ రెడ్డిని ఆలయ సూపరినెండెంట్ బొప్పన సత్యనారాయణ ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో హరి ప్రసాద్ రెడ్డి సమాచార హక్కు చట్టం వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కూరపాటి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కార్తీకమాసం సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు...



**మోపిదేవి,కలంకౌంటర్ :** మోపిదేవి మండల పరిధిలోని వెంకటాపురం కోదండరామాలయం వద్ద కార్తీకమాసం సందర్భంగా లోకకల్యానార్థం రమా సమేత సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించగా 50 మంది దంపతులు ముత్తయిదులు పాల్గొన్నారు...

# ఏర్పాట్లు పరిశీలన







**మచిలీపట్నం,కలంకౌంటర్ :** నేడు ఆర్యవైశ్య ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగే ఆర్యవైశ్య మహా కార్తీక వన సమారాధన కార్యక్రమం కు స్థానిక గాంధీ విద్యాలయం లో ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఐక్యవేదిక నాయకులు మోట మర్రి బాబా ప్రసాద్, తాడేపల్లి మెహెర్ బాబా, సన్నిధి సాయి శ్రీనివాస్, జల్లూరి గోపీ , వేముల కృష్ణ, జయవరపు ప్రసాద్, తుమ్మలపల్లి విశాలాక్షి, మాటూరి శ్రీలక్ష్మి, సామా అపర్ణ, వెచ్చా సత్యనారాయణ తదితరులు

# పంట పొలాలు పరిశీలించిన టిడిపి నాయకులు





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** బందరు మండలం అరిసేపల్లి, చిట్టిపాలెం గ్రామాల్లో తుఫాన్ కు మునిగిన పంట పొలాలు పరిశీలించిన టిడిపి నాయకులు.

# అనివేటి మండప నిర్మాణానికి రూ 5,200/- వేల విరాళం



**కందుకూరు, కలంకౌంటర్ :** కందుకూరు గ్రామదేవత ఆదిపరాశక్తి శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం ఎంతో వైభవంగా శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుల నిరంతర పర్యవేక్షణలో ఆరు కోట్ల రూపాయలతో అమ్మవారి ఆలయ మొదటి దశ జీర్ణోదరణ కార్యక్రమం పూర్తయింది. రెండవదశ నాలుగు కోట్ల రూపాయలతో నిర్మించే అనివేటి మండప నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. భక్తులు తమ వంతు విరాళాలు అందజేస్తున్నారు. శనివారం పెదపవనికి చెందిన గుండం శెట్టి హనుమంతరావు రూ 5,200/-లు అనివేటి మండపం నిర్మాణానికి ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా కొడాలి కోటేశ్వరరావు మాట్లాడుతూ శ్రీ అక్కమ్మ తల్లి దేవాలయం పున :నిర్మాణానికి, అనివేటి మండపం నిర్మాణానికి సహాయం సహకారం అందిస్తున్న భక్తులు, దాతలకు ఆ తల్లి దీవెన వెల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.

# మాలకొండకు పోటెత్తిన భక్తులు

- స్వామి వారి ఆదాయం రూ 9,72,660/-లు



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు నియో జకవర్గంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి శనివారం భక్తుల పోటెత్తారు. కార్తీకమాసం ఆఖరి శనివారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి స్వామివారిని దర్శించుకోవడానికి భక్తు లు క్యూలైన్లో బారులు తీరారు. స్వామివారి ఆదా యం రూ 9,72,660/-లు వచ్చాయని సహాయ కమిషనర్, ఆలయ కార్యనిర్వాహణాధికారి కెబి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం స్వామి వారికి అభిషేకం, అష్టోత్తరం అమ్మవారికి కుం కుమ పూజ ఆలయ అర్చకులు నిర్వహించారు. అన్న ప్రసాదానికి భారీగా రూ 3,95,800/- వచ్చాయని తెలిపారు. వివాహాలు నాలుగు జరిగాయి. భక్తులు పొంగళ్ళు పెట్టుకొని స్వామివారికి నైవేద్యం సమర్పించారు. మహిళలు ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించారు. స్వామివారి సుదర్శన హోమంలో ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. శనివారం జరిగిన అన్నప్రసాదానికి జనార్ధన్ విరాళం అందజేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో కేబి శ్రీనివాసరావు స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షించారు. అన్న ప్రసాదం వద్దనే ఉండి భక్తులకు అన్న ప్రసాదం అందుతున్న తీరును గమనించారు. వేలాదిగా భక్తులు రావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడింది.

# ఏ ఒక్క రైతు నష్టపోకుండా నష్టం అంచనాలు తయారుచేయండి

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు



**తణుకు,కలంకౌంటర్ :** నియోజకవర్గంలో పంట నష్టపోయిన ఏ ఒక్క రైతు నష్టపోకుండా పంట నష్టం అంచనాలు తయారు చేయాలనీ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు కోరారు. తణుకు మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలో అధికారులతో తుఫాన్ నష్టం వివరాల పై సమీక్షా సమావేశాన్ని మంత్రి కారుమూరి నిర్వహించారు. గ్రామాలలో పంట కోత ప్రయోగాలు పూర్తయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ వస్తుందని మంత్రి తెలిపారు. ఏ ఏ గ్రామాలలో ఇంకా వరికోతలు పూర్తి కాని పంట ఉంటే వారికీ భీమా వర్తిచేలా చూడాలని అధికారులకు చెప్పారు. ఇన్పుట్ సబ్సిడీ హెక్టారుకు 17 వేలు, ఇన్సూరెన్స్ కూడా రాజీ లేకుండా చేయిస్తామని స్పష్టం చేశారు. కొన్ని ప్రాంతాల్లో నారుమల్లు దెబ్బతిన్నాయని 80% రాయితీతో విత్తనాలు సరఫరా చేస్తామని చెప్పారు. సగం పంట కోత ప్రయోగాలు పూర్తి ఐతే మిగిలిన ప్రయోగాల ద్వారా రైతుకు మేలుచేయాలని కోరారు. అధికారులు మాత్రం రైతుల పట్ల ఉదారంగా వ్యవహారించాలని మంత్రి తెలిపారు. ధాన్యం రవాణా విషయంలో రైతుకు దగ్గరలోని మిల్లర్లకు తరలించేలా చూడాలని రైతులను ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తప్పవని పౌర సరఫరాల శాఖ అధికారులను హెచ్చరించారు. తేమ శాతం విషయంలో మిల్లర్లకు రైతులకు మధ్య తేడా వస్తే థర్డ్ పార్టీ ద్వారా తేమశాతం అంచనా వేయించి రైతులకు న్యాయం చెయాలన్నారు. యనమదుర్రు డ్రైన్ లో పేరుకు పోయిన కిక్కస కాడను యుద్ధ ప్రాతిపదికపై తొలగించాలని డ్రైనేజీ అధికారులను ఆదేశించారు. ఆరుదల కోడు వద్ద గల షెట్టర్లను మరమ్మతు చేయించటంగాని, మార్చటముగాని చేయాలనీ ఆదేశించారు.

# సుప్రీతి కి అంతర్జాతీయ పురస్కారం



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరుకు చెందిన మానేపల్లి బుచ్చయ్య గుప్తా కుమార్తె వెంకట సుప్రీతి కి హైదరాబాదులో యువతేజం ట్రస్ట్ మరియు కలాం విజన్ సంయుక్త ఆధ్వర్యంలో సంగీత విభాగానికి గాను కలాం పీస్, గాంధీ అంతర్జాతీయ పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సినీ నిర్మాత, నటుడు శ్రీనివాస్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సుప్రీతిని అభినందించారు.




# మత్స్యకారులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

- మత్స్యకారులు చనిపోతే 30 రోజుల్లోనే ఆ కుటుంబానికి పరిహారం అందిస్తాం
- ప్రాజెక్టు గేట్లకు గ్రీజు పెట్టేందుకూ నిధులు ఇవ్వట్లేదు
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్
- కాకినాడ జిల్లాలోని తుని నియోజకవక్గంలో లోకేశ్ యువగళం పాదయాత్ర







**కాకినాడ,కలంకౌంటర్ :** కాకినాడ జిల్లాలోని తుని నియోజకవక్గంలో లోకేశ్ యువగళం పాదయాత్ర కొనసాగుతోంది. మిగ్‌జాం తుపాను కారణంగా యువగళం పాదయాత్రకు విరామం ప్రకటించిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ శనివారం పాదయాత్రను తిరిగి ప్రారంభించారు. కాకినాడ జిల్లా శీలంవారిపాకలు జంక్షన్ నుంచి 217వ రోజు పాదయాత్ర ప్రారంభం అయింది. అక్కడి నుంచి పాదయాత్ర తుని అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా పెరుమాళ్లపురంలో మత్స్యకారులతో లోకేశ్ మాట్లాడారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను లోకేశ్ దృష్టికి తీసుకొచ్చారు. లోకేశ్ మాట్లాడుతూ వ్యవసాయంపై ఏమాత్రం అవగాహన లేని సీఎం జగన్ రైతుల కష్టాలు ఎలా తీరుస్తారు? టీడీపీ -జనసేన ప్రభుత్వం వచ్చాక మత్స్యకారులను అన్ని విధాలుగా ఆదుకుంటాం. మత్స్యకారులు చనిపోతే 30 రోజుల్లోనే ఆ కుటుంబానికి పరిహారం అందిస్తాం. కరెంటు ఛార్జీలు తగ్గించి పేద కుటుంబాలకు అండగా ఉంటాం. మేం వచ్చాక కాలుష్యం లేని పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకొస్తాం. తీర ప్రాంతాల్లో సముద్రంలో కలిసే నీటిని శుద్ధి చేస్తామని లోకేశ్ తెలిపారు.

**ప్రాజెక్టు గేట్లకు గ్రీజు పెట్టేందుకూ నిధులు ఇవ్వట్లేదు :** సీఎం జగన్ ఉత్తుత్తి బటన్లు నొక్కుతూ, పాలన గాలికొదిలేశారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. ప్రజాధనం దోచి దాచుకునే బిజీలో సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారన్నారు. ప్రాజెక్టులు కొత్తవి కట్టకపోగా, ఉన్న వాటి నిర్వహణనీ పట్టించుకోలేదని విమర్శించారు. ప్రాజెక్టు గేట్లకు గ్రీజు పెట్టేందుకు కూడా నిధులు ఇవ్వలేని దిక్కుమాలిన పాలనలో గుండ్లకమ్మ ప్రాజెక్టు రెండో గేటు విరిగిపోయిందని లోకేశ్ ఆరోపించారు. గతేడాది గుండ్లకమ్మ ప్రాజెక్టు మూడో గేటు కొట్టుకుపోయిందన్న లోకేశ్ నీరు వృథాగా పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.

**గుండ్లకమ్మలో కొట్టుకుపోయిన మరో గేటు :** ప్రాజెక్టుల నిర్వహణను జగన్ గాలికొదిలేశారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు. జగన్ సోమరితనంతో గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు ఊడి నీరు వృథాగా పోతోందని విమర్శించారు. తాడేపల్లి ప్యాలెస్ నుంచి బయటకు రాకుండా తమపై నిందలా అంటూ మండిపడ్డారు. టీఎంసీ - క్యూసెక్కుకు తేడా తెలియని వారికి నీటిపారుదల శాఖ కట్టబెట్టారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ తీరు మారకపోతే ప్రాజెక్టుల దగ్గర ఆందోళనలు చేపడతామని అచ్చెన్న హెచ్చరించారు. మరోవైపు, గుండ్లకమ్మ ప్రాజెక్టు వద్ద విరిగిన రెండో గేటును టీడీపీ ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవి, స్వామి, టీడీపీ ఇన్‌ఛార్జి విజయకుమార్ తదితరులు పరిశీలించారు.
















# ప్రభుత్వ చేతకానితనం వల్లే రైతులు తీవ్రంగా నష్టపోయారు





**పర్చూరు,కలంకౌంటర్ :** వైసీపీ ప్రభుత్వ చేతగానితనం వల్లే రైతులు తీవ్రంగా నష్టపోయారని టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అన్నారు. బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం చెరుకూరులో తుఫాన్ తో దెబ్బతిన్న పంటపొలాలు చంద్రబాబు నాయుడు పరిశీలించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....తుఫాన్ ను ఎవరూ కంట్రోల్ చేయలేరు, కానీ తుపాన్ తో జరిగే నష్టాన్ని తగ్గించే బాధ్యత ప్రభుత్వానిదే. హుదుద్ తుఫాన్ సమయంలో వారం రోజుల పాటు బస్సులోనే ఉండి పరిస్థితి మళ్లీ సాధారణ స్థితికి వచ్చే వం-కు అక్కడే ఉన్నా. నేడు మీ పంటలు మునగటానికి కారణం ఎవరు? ఈ చేతకాని ముఖ్యమంత్రి కాదా? నాలుగున్నరేళ్ల నుంచి ఎక్కడైనా పంట కాలువల్లో పూడిక తీశారా? డ్రెయిన్లు శుభ్రం చేశారా? ఇది ప్రభుత్వ వైఫల్యం కాదా? తుఫాన్ వస్తుందని తెలిసినా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టలేదు. కనీసం గోతాలు కూడా ఇవ్వలేని అసమర్ధ ప్రభుత్వం ఇది. నేనొస్తున్నాని తెలిసే జగన్ బయటకొచ్చి గాల్లో తిరిగి తాడేపల్లికి వెళ్లాడు. ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే ముఖ్యమంత్రికి బాధ్యత లేదా? ఆలుగడ్డకు ఉల్లిగడ్డకు తేడా తెలియని సీఎంకు రైతుల భాధలు ఏం తెలుసు? నిన్న ఒక్క రోజునే రాష్ట్రంలో నలుగురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. దీనికి కారణం జగన్ రెడ్డి కాదా? ఈ సీఎంకి నీటి విలువ తెలియదు. పోలవరం పూర్తి చేసి ఆ నీళ్ళు కృష్ణా డెల్టాకు తీసుకురావాలి. ఇది పూర్తయితే నీటి సమస్య ఉండదు.. నాలుగున్నరేళ్ల నుంచి పట్టిసీమ నీళ్లు మీకొచ్చాయా? జగన్ రెడ్డి పట్టిసీమను నేను నిర్మించాన్న కారణంతోనే దాని నుంచి నీళ్లు ఇవ్వలేదు. నిన్న గుండ్లకమ్మ 2 వ గేటు గొట్టుకుపోయింది, దానికి కారణం నేనని సిగ్గలేకుండా వైసీపీ మాట్లాడుతోంది. పులిచింతల గేటు, అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయింది, దానికి కారణం ఎవరు? గుండ్లకమ్మలో గతేడాది 3 వ గేటు కొట్టుకుపోయింది, ఇంతవరకు ఎందుకు రిపేర్ చేయలేదని అడిగితే రిపేర్ చేయటడానిక ఎవరూ రావటం లేదని చెప్పటం సిగ్గుచేటు. రూ. 7 కోట్లు ఖర్చు చేసి గేట్లు రిపేర్ చేయలేని ముఖ్యమంత్రి 3 రాజధానులు కడతాడా? గేటు గొట్టుకుపోవటంతో 2 టీఎంసీల నీరు వృధాగా పోయింది. వీళ్లకు ఇసుకపై ఉన్న ప్రేమ రైతులపై లేదు. మీరు బాధల్లో ఉంటే ముఖ్యమంత్రి, మంత్రులకు బాద్యత లేదా? మీ దగ్గరికి ఎందుకు రాలేదు? రైతుల బాధలు పట్టించుకోని వీళ్లను దేవుడు క్షమిస్తాడా? నష్టపరిహారం నాడు ఎకరా వరికి రూ. 10 వేలు ఉంటే మేం రూ. 20 వేలకు పెంచాం. నేడు 15 వేలకు తగ్గించారు. పొగాకుకు అనుమతి లేదని ఆపేశారు. మద్యానికి, ఇసుకకు అనుమతి ఉందా? ప్రత్యామ్నాయ పంట చూపించి పొగాకు వద్దనాలి. నాడు పొగాకు రూ. 15 వేల నష్టపరిహారం ఇచ్చాం. గోడౌన్లలో ఉన్న శనగలు సహాయం చేశాం. ఈ తఫాన్ కి శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు రైతులంతా నాశనం అయ్యారు. విపత్తుల సమయంలో నాయకుడనే వాడు ప్రజల్లో ఉండాలి, కానీ జగన్ రెడ్డి మోసం చేయటంలో దిట్ట, ఎన్నికల ముందు ముద్దులు పెట్టి ఇప్పుడు పిడిగుద్దులు గుద్దుతున్నాడు. నేరాలు చేయటంలో జగన్ రెడ్డికి అలవాటు, ఆయన మాదిరిగా నేరాలు చేసే వ్యక్తిని పర్చూరు వైసీపీ ఇన్ చార్జ్ గా నియమించారు. అప్పులు ఎక్కువగా ఉన్న రైతుల్లో దేశంలోనే ఏపీ 1 స్థానం, కౌలు రైతుల ఆత్మహత్యలో ఏపీ 2 వ స్థానంలో ఉంది. దేశానికి అన్నం పెట్టే రైతన్న అప్పుల ఊబిలో కూరుకుపోయారు. జగన్రెడ్డి రూ. 11 లక్షల కోట్ల అప్పులు చేశాడు, అన్ని వ్యవస్థలను విచ్ఛిన్నం చేశారు. 5 ఏళ్ల నుంచి ఏమైనా మీ జీవన ప్రమాణాలు పెరిగాయా? యువతకు ఉపాధి లేదు, రైతులకు సాయం లేదు, కాంట్రాక్టులకు బిల్లులు లేవు. ఎన్ని చెప్పినా ముఖ్యమంత్రికి సిగ్గూ, ఎగ్గూ లేదు. మీ కోసం రాజీలేని పోరాటం చేస్తాం. ఈ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మీకు న్యాయం చేస్తాం. ప్రభుత్వం స్పందించకుంటే మరో 3 నెలల్లో టీడీపీ - జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది. మీ అందరికీ తప్పకుండా న్యాయం చేస్తాం. రేపు ఎన్నికల్లో గెలవాల్సింది వ్యక్తులు కాదు, రాష్ట్రం గెలవాలి. నేను రాజకీయ పోరాటం చేస్తా తప్ప బూతులు మాట్లాడను హుందాగా ఉంటా. మీ కోసం ఎలాంటి త్యాగాలకైనా నేను సిద్ధం. పర్చూరు నియోజకవర్గంలో లక్ష ఎకరాల్లో పంట సాగు చేశారు, 90 శాతం నష్టం జరిగింది. పొగాకు పంటకు ఎకరా రూ. 50 వేలు, శనగకు రూ. 30 వేలు, పత్తికి రూ. 50 వేలు ఖర్చు చేసి రైతులు నష్టపోయారు. పత్తికి, పోగాకు ఈ ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వదంటా. 'వరికి హెక్టారుకు రూ.30వేలు, ఆక్వాకు రూ.50వేలు, మరణించిన వారి కుటుంబానికి రూ.10 లక్షలు, గాయపడిన వారికి రూ.2 లక్షలు సాయం అందించాలి. **ఇల్లు కోల్పోతే రూ. లక్ష ఇచ్చి ఉచితంగా ఇల్లు నిర్మించి ఇవ్వాలి.తుఫాన్ నష్టంపై కేంద్రానికి లేఖ రాస్తా..** అహంకారంతోనే జగన్ రెడ్డి రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారు. టీడీపీ హయాంలో నల్లమల డ్రెయి-న్ కి రూ. 170 కోట్లు కేటాయించి పనులు ప్రారంభించాం, కానీ నేడు పనులు నిలిపేశారు. దాన్ని పూర్తి చేసే బాధ్యత నాది. గుంటూరు ఛానల్ విస్తరణకు రూ. 270 కోట్లు ఇచ్చాం, దాన్నీ కూడా జగన్ రెడ్డి ఆపేశారు. సాకి వాగు నిర్వహణతో మీకు ముంపు లేకుండా చేస్తాం. రైతన్నలు అధైర్యపడి అఘాయిత్యాలు చేసుకోవద్దు ధైర్యంగా ఉండండి టీడీపీ జనసేన అధికారంలోకి

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com